# పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**బోథ్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** బోథ్ గ్రామ సర్పంచ్ కుర్మే అన్న పూర్ణ మహేందర్ బోథ్ ఓల్డ్ వాటర్ ట్యాంక్ నుండి మైసమ్మ న్యూ కాలనీ మీదుగా పిప్పల దారి వెళ్లే దారి లో కల్వర్టు కుంగి పోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో విషయం వార్డు సభ్యులు సర్పంచ్ కి విన్నవించారు. స్పందించిన సర్పంచ్ కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయలక్ష్మిరెడ్డి,ఆత్మ చైర్మెన్ రాజు యాదవ్ ,మాజీ డైరెక్టర్ ఉమేష్, వార్డు సభ్యులు ఉమాగిరీష్ ,షాకీర్, గిరిజ బాయి సంతోష్ ,కార్పే శ్రీనివాస్, తిరుపతి, సాయికుమార్, కొండలేపు భవాని రమేష్నాయకులు మెరుగు దాస్ అచ్యుత్ రెడ్డి, సన్నీ రెడ్డి. పోత రెడ్డి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 27-3-2026 పేజీ :12


# ప్రమాదాల నివారణ నే ప్రధా న లక్ష్యం

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత కార్యక్రమాలు
## అరైవ్ ఆలైవ్ లో భాగంగా రో డ్డుపై స్పీడ్ బ్రే కర్లకు పెయిం టింగ్
## ప్రమాదాలను నివారించి ప్రా ణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యం
## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 26, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్ర మాదాలను తగ్గించి ప్రజల ప్రా ణాలను రక్షించడం పోలీస్ శా ఖ యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా రో డ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సా రిస్తూ విస్తృత స్థాయిలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు."అరైవ్ అ లైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై స్పీడ్ బ్రేక ర్లకు స్పష్టంగా కనిపించేలా పెయింటింగ్ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు. రాత్రి సమ యంలో వాహనదారులు సుల భంగా గుర్తించి వేగాన్ని నియం త్రించుకునేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అత్యధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియ మాల ఉల్లంఘనలే ప్రమాదా లకు ప్రధాన కారణాలని ఎస్పీ తెలిపారు. వాహనదారులు త ప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.ప్రమాదాలను నివారించి ప్రాణనష్టాన్ని తగ్గిం చడమే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసా గిస్తారని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహక రించి సురక్షిత రహదారుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# వైభవంగా సీతారాముల పల్లకి ఊరేగింపు

**బోథ్, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** మండలంలోని దన్నూరు బి గ్రామంలో గురువారం శబరి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల ను పల్లకిలో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన, కీర్తనలు, మహిళల కోలాట నృత్యాలతో గ్రామంలోని వీధుల గుండా ఊరేగించారు. అనంతరం శబరి మాత ఆలయ పెద్ద ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాములోరి కళ్యాణం ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే శుక్రవారం నిర్వహించబోయే సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కనుల విందైన అద్భుత కళ్యాణ ఘట్టాన్నిప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళా భక్తులు భజన బృందం, తదితరులు పాల్గొన్నారు.



### నాకాబందిలో ఆదిలాబాద్

# నేరాల నియంత్రణకు నాకా బంది

- జిల్లావ్యాప్తంగా 28 చెక్పోస్టుల ఏర్పాటు
- రాత్రి 9:00 గంటల నుండి రాత్రి 12:00 వరకు జిల్లాలో పూర్తిగా సరిహద్దుల్లో, పట్టణా ల్లో ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన జిల్లా పోలీసులు
- చట్ట వ్యతిరేక కార్య కలాపా లకు, అక్రమ రవాణలకు చెక్
- 41 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, 13 నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం
- జిల్లావ్యాప్తంగా సరైన ధ్రువప త్రాలు లేని వాహనాలు స్వాధీ నం
- జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన అ న్ని పోలీసు స్టేషన్ ల అధికా రులు సిబ్బంది
- జిల్లాతో మహారాష్ట్ర సరిహద్దు ల్లో, అంతర జిల్లా సరిహద్దు ల్లో, పట్టణాల్లో వాహన తని ఖీలు
- మొత్తం 20 పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిర్వహించిన నాకా బంది
- స్వయంగా నాకాబంది చెక్ పో స్ట్ లను పరిశీలించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్

09

### మహిళా ఆపద్బాంధవురాలు

# పోలీస్ అక్క

## ప్రజలలో విశేష ఆదరణ పొం దుతున్న పోలీసు అక్క కార్య క్రమం

బాలికలు స్వయంగా చేస్తున్న ఫిర్యాదులు

ఈ సంవత్సరం 17 బాల్యవి వాహాలు నిలిపి వేయడంలో కీ లక పాత్ర పోషించిన పోలీసు అక్క సిబ్బంది

నెల రోజుల వ్యవధిలో 131 అవగాహన కార్యక్రమాలు, 60 గ్రామాలను సందర్శించిన పో లీస్ అక్క సిబ్బంది

నెల రోజులలో 25 ఫిర్యాదుల స్వీకరణ

పోలీస్ అక్క సిబ్బందితో స మావేశం

ఉత్తమ ప్రతిభ కనబరిచిన సి బ్బందికి ప్రశంస పత్రాల-తో అభినందించిన జిల్లా ఎస్పీ

09

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో స్పెషల్ డ్రైవ్


**మంచిర్యాలరూరల్ మార్చి26(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖతో పాటుగా ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆశ్రమాలు,బాలసదనాలు,రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న పిల్లలకు సమగ్ర వైద్య పరీక్షలు చేపట్టారు. ఈకార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.అనిత,జిల్లా సంక్షేమ అధికారి రఫియుద్దిన్ పర్యవేక్షించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డా.సాహితి పాల్గొని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మంచిర్యాల పురపాలక పరిధిలోని ఏకలవ్య ఆశ్రమం మరియు బాలసదనం,ఆనంద్ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు,అవసరమైన చికిత్సలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమాచారం నిమిత్తం జిల్లాలో ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాల ద్వారా సుమారు 12 వేల మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఇందులో కంటి సంబంధిత సమస్యలతో ఉన్న 152 మంది పిల్లలకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదేవిధంగా 382 మందిలో ఇతర కంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించారు.రక్తహీనత నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించగా సుమారు 120 మంది పిల్లలు రక్తహీనతతో ఉన్నట్లు గుర్తించారు.వారికి అవసరమైన



చికిత్సలు,పోషకాహారంపై అవగాహన కల్పించారు. అలాగే అసంక్రమణ వ్యాధుల నియంత్రణ,ముందస్తు గుర్తింపు చికిత్సలపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.వైద్య ఆరోగ్యశాఖతో పాటుగా ఐసిడిఎస్ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని బాలసదనాలు, వృద్ధాశ్రమాలు,ఏకలవ్య ఫౌండేషన్ పరిధిలోని పిల్లలకు ఔషధలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాలలు, లక్షెట్‌పేట్ జైలు,వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యంపై టెలీ-మానస్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఉచిత కౌన్సిలింగ్ కోసం 14416 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉందని తెలిపారు.

# మంత్రి పదవి బెర్త్ పై గంపెడు ఆశలు!

**మంచిర్యాలరూరల్ మార్చి26(ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గ రాజకీయాల్లో మంత్రి పదవి చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు రాజకీయ ప్రస్థానం,ఆయనకు మంత్రి పదవి దక్కుతుందా అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.పూర్వపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆయన,పార్టీ సంస్థాగత బలోపేతంలో కీలకంగా పనిచేసి గుర్తింపు పొందారు.



### జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర

ప్రేమ్‌సాగర్ రావు రాజకీయ ప్రస్థానం స్థానిక స్థాయి కార్యకర్తగా ప్రారంభమైంది.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా స్థాయిలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆదిలాబాద్ ఎమ్మెల్సీగా 2011లో బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సిర్పూర్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూసారు.ఆనాటి రాజకీయ పరిస్థితుల ప్రభావంతో మంచిర్యాల నియోజకవర్గంలో వారి తండ్రి రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ పేరిట అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.మంచిర్యాల ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం,ప్రజా సమస్యలపై స్పందించడం ద్వారా ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.ఉద్యమాలు, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆయన రాజకీయ ప్రయాణంలో కీలక మలుపుగా మారింది.

### ఎమ్మెల్యేగా ఎన్నిక అనంతరం

మంచిర్యాల ఎమ్మెల్యేగా 2023 ఎన్నికైన తర్వాత ఆయన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. పట్టణ అభివృద్ధి,తాగునీరు, రహదారులు,కాలనీల మౌలిక వసతులపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం,ప్రజలతో నేరుగా సమావేశాలు నిర్వహించడం ఆయన శైలిగా మారింది.అంబేద్కర్ జయంతి సభలో వ్యాఖ్యలు గత ఏడాది అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ప్రేమ్‌సాగర్ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మంత్రి పదవి విషయంలో తనకు అవకాశం ఇవ్వకుండా కొందరు అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది.ఈ వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయ సమీకరణాలపై కొత్త చర్చకు దారితీశాయి.

### చెన్నూరు సై!మంచిర్యాలకు నై!

గత కాబినెట్ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికు మంత్రివర్గంలో చోటు దక్కడం తర్వాత మంచిర్యాల రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది.ఒకే జిల్లాకు చెందిన మరో నేతకు మంత్రి పదవి దక్కడంతో మంచిర్యాల నియోజకవర్గానికి అవకాశం ఎప్పుడన్న ప్రశ్న వినిపిస్తోంది.జిల్లా ప్రాతినిధ్యం,ప్రాంతీయ సమతుల్యత అంశాలు ముందుకు వస్తున్నాయి. క్యాబినెట్ విస్తరణపై అంచనాలు అతి త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో ఉత్తర తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వొచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఈనేపథ్యంలో ప్రేమ్‌సాగర్ రావు పేరు బలంగా వినిపిస్తోంది.పార్టీకి దీర్ఘకాలంగా సేవలు అందించడం,ఎమ్మెల్యేగా చురుకైన వ్యవహారం,జిల్లా స్థాయి ప్రభావం వంటి అంశాలు ఆయనకు అనుకూలంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.




# ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం!

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలతో పాటు విద్యారంగానికి తగిన నిధుల కేటాయింపును డిమాండ్ చేస్తూ పీడీఎస్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలల బంద్ నిర్వహించారు. మాతృశ్రీ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ.10 వేల కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు సంబంధించిన రూ.218 కోట్ల బకాయిలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు షేక్ సమీర్, జగజంపుల తరుణ్, శివశంకర్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్‌లో డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరం

**మంచిర్యాల, 26 మార్చి (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో చెన్నూర్ బస్ స్టాండ్ ప్రాంతంలో ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వరులు సందర్శించి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన చూపు అత్యంత ముఖ్యమని, ప్రతి డ్రైవర్ సమయానుకూలంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 24 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందించగా, 5 మందిని కంటి శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి పంపించారు.

### :గాంధీ చౌక్‌లో "చలి వేంద్రం" ప్రారంభం.....

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లని తాగునీటి సదుపాయం కల్పించేందుకు చెన్నూర్ గాంధీ చౌక్ వద్ద "చలి వేంద్రం"ను ప్రారంభించారు. డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వరులు సమక్షంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు కోరారు



# సింగరేణిలో రాజకీయ జోక్యం మానుకోవాలి: కార్మిక సంఘాల ఐక్యవేదిక

**మంచిర్యాల, మార్చి 26 (ప్రజా జ్యోతి):** టీఎస్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశంలో వక్తలు ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అధికమైందని గత ప్రభుత్వాన్ని విమర్శించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో ముందుకెళ్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డును పునరుద్ధరించి దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి బేషరతుగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులు అధికంగా ఉన్నారని పేర్కొంటూ మెడికల్ బోర్డును తాత్కాలికంగానిలిపివేయడం అన్యాయమనివిమర్శించారు. ఎన్నికల సమయంలో మూడు నెలలకు ఒకసారి మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. సింగరేణిలో ఇప్పటికే కార్మికులు ఎక్కువగా ఉన్నారని చెబుతున్న ప్రభుత్వం, అదే సమయంలో వేలాది కాంట్రాక్ట్ కార్మికులను నియమించడం ఎలా సాధ్య మైందని ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వం, యాజమాన్యం కార్మిక వర్గానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే 2014 నుంచి 2025 వరకు మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్‌గా ప్రకటించబడిన కార్మికులపై సీబీఐ విచారణకు ఆదేశించడం అనవసరమని అభిప్రాయపడ్డారు. సింగరేణి వంటి కీలక సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వేదికగా మార్చవద్దని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్థికంగా కీలకమైన సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నూతన భూగర్భ గనులను అభివృద్ధి చేసి సంస్థ విస్తరణకు చర్యలు



తీసుకోవాలని, తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అసంఘటిత కార్మికుల కనీస వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతన జీవోలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో సంబంధిత సలహా మండలి చైర్మన్ విఫలమయ్యారని విమర్శించారు. గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల నేపథ్యంలో పలు సంఘాలు కార్మికులను మభ్యపెడుతున్నాయని ఆరోపిస్తూ, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్మిక వర్గ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటాలు అవసరమ న్నారు. చివరిగా, 20142025 మధ్య నియామకమైన కార్మికులపై సీబీఐ విచారణ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మెడికల్ బోర్డును పునరుద్ధరించి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తూ, దరఖాస్తు చేసుకున్న అందరికీ మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు ఎండి ఒజియార్, టి.మనీ రామ్ సింగ్, గోగర్ల శంకర్, ఎం.పోచమల్లు, అంబాల మహేందర్, ఎండి చాంద్ పాషా, బొల్లు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపూర్ అంగన్వాడీలో అక్షరాభ్యాసం కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం నారాయణపూర్ 2లో అంగన్వాడీ పిల్లల కోసం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్నారులకు స్కూల్ యూనిఫామ్‌లు కూడా అందజేయబడ్డాయి. క్రొత్త పాఠశాల సంవత్సరం ప్రారంభానికి ముందు జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాదాసు రవీందర్, ఉప సర్పంచ్ నంది జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరై పిల్లలకు విద్యా ప్రేరణ ఇచ్చారు. “పిల్లల విద్యార్థి జీవితం కోసం అంగన్వాడీ కేంద్రాలు పునాది. ప్రతి రోజు యూనిఫార్మ్‌లో కేంద్రానికి రావడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడవచ్చు” అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.ఎం.ఎస్.సి కమిటీ సభ్యులు, సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్, వార్డు సభ్యులు వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, గ్రామస్తులు తుల్షకర్, యువజన సంఘం నాయకులు సుగుణాకర్, అంగన్వాడీ టీచర్స్ శోభ రాణి, ఆయమ్మ బానక్క, పిల్లల తల్లులు భారతి, అశ్విని, రాజేశ్వరి, కమల మరియు అంగన్వాడీ చిన్నారులు పాల్గొన్నారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాఠశాలకు చేరుకోవడానికి మార్గదర్శనం పొందుతారని, కేంద్రాలు విద్యా మరియు ఆరోగ్య పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్నాయని అధికారులు చెప్పారు.

# విద్యార్థుల డిజిటల్ ఓటు వికసిత భారత్‌కు నాంది.

- డిజిటల్ ఓటుతో చరిత్ర సృష్టించిన స్లేట్ ఎక్స్ లెన్స్ సి బి ఎస్ ఈ పాఠశాల విద్యార్థులు
- జన్నారం స్లేట్ ఎక్స్లెన్స్‌లో విజయవంతంగా డిజిటల్ మోక్ ఎలక్షన్స్
- 9వ తరగతి విద్యార్థి రాగుల అవినాష్ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో ఓటింగ్
- పజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన



**జన్నారం,మార్చి 26(ప్రజాజ్యోతి):** నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని జన్నారంలోని స్లేట్ ఎక్స్ లెన్స్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు నిరూపించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన డిజిటల్ మోక్ ఎలక్షన్స్ ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేలా వికసిత భారత్ లక్ష్యంతో, విద్యార్థుల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రజాస్వామ్యానికి సాంకేతికత తోడు.. ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, దీనికి వాడిన వ్యవస్థను 9వ తరగతి చదువుతున్న రాగుల అవినాష్ అనే విద్యార్థి స్వయంగా రూపొందించాడు. నిజమైన ఎన్నికలను తలపించేలా ప్రతి విద్యార్థికి ఒక యూనిక్ ఓటర్ ఐడి మరియు పాస్వర్డ్ కేటాయించారు. వీటిని నమోదు చేసిన తర్వాతే డిజిటల్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యం కల్పించారు. దీనివల్ల ఎన్నికల పారదర్శకత మరియు గోప్యత గురించి విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కలిగింది. పాఠశాలను విస్డమ్, కరేజ్, హార్మొనీ,ఇంటెగ్రిటీ అనే నాలుగు హౌస్‌లుగా విభజించి, హౌస్ కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్‌తో పాటు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, వైస్ హెడ్ బాయ్, వైస్ హెడ్ గర్ల్, కల్చరల్ మినిస్టర్స్, స్పోర్ట్స్ మినిస్టర్స్ లను విద్యార్థులు తమ ఓటు హక్కుతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం వికసిత్ భారత్ గా మారాలంటే సాంతికత మరియు ప్రజాస్వామ్య విలువలు రెండు ఒకే వేదిక పైకి రావాలని మా విద్యార్థులు ఈ రెండింటిని అద్భుతంగా ప్రదర్శించారని వారిని అభినందించారు. పుస్తకాల్లోని పాఠాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా నేర్పడమే తమ ఉద్దేశమని తెలిపారు. ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్ మాట్లాడుతూ, ఇలాంటి వినూత్న ప్రయోగాలు విద్యార్థుల్లో నాయకత్వ పటిమను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రధానోపాధ్యాయురాలు శిరిన్ ఖాన్, ఉపాధ్యాయులు కృష్ణ, జాకీర్, అమల్ స్టేఫ్ఫీల్డ్ స్లే ,శంకర్, భానుచందర్ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారని ,జన్నారం ప్రాంతంలో ఒక పాఠశాల స్థాయిలో ఇలాంటి డిజిటల్ విప్లవం రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# పారిశుధ్య పనులపై ఎంపీవో పరిశీలన



**జైపూర్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జైపూర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో చేపడుతున్న పారిశుధ్య పనులను ఎంపీవో శ్రీపతి బాపు రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జైపూర్ గ్రామ పంచాయతీతో పాటు పెగడపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీవో ముఖ్యంగా పెగడపల్లి శివారులో చెత్తతో నిండిపోయిన డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. డ్రైనేజీల చివరలో ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని కూడా సమీక్షించిన ఆయన, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు పెగడపల్లి, జైపూర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్న, పంచాయతీ కార్యదర్శులు బి ఉదయ్ కుమార్, శ్రీవాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామనవమి పండగ విశిష్టత!

మంచిర్యాలరూరల్ మార్చి26(ప్రజాజ్యోతి): భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం ఆచారాలకే పరిమితం కావు. అవి మన జీవన విధానానికి మార్గదర్శకాలు.అలాంటి మహత్తర పండుగలలో శ్రీరామనవమి ఒకటి.చైత్ర మాసం శుక్ల పక్ష నవమి రోజున శ్రీరాముడి జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటారు.ఈపండుగలో భక్తి మాత్రమే కాదు, ధర్మం,సత్యం,త్యాగం, నాయకత్వం వంటి అనేక విలువలు దాగి ఉన్నాయి.శ్రీరాముడు హిందూ ధర్మంలో విష్ణుమూర్తి అవతారం అయినప్పటికీ, ఆయనను "మర్యాద పురుషోత్తముడుగా" భావిస్తారు.ఎందుకంటే ఆయన జీవితం ఆదర్శాలతో నిండినది. కుమారుడిగా, భర్తగా, సోదరుడిగా, రాజుగా ప్రతి పాత్రలో ఆయన ఆదర్శాన్ని నిలబెట్టారు. పుత్రకామేష్టి యాగం నుంచి శ్రీరామ జననం వరకు అయోధ్య రాజు దశరథ మహారాజుకు సంతానం లేకపోవడంతో ఋషుల సలహాతో పుత్రకామేష్టి యాగం నిర్వహించారు.యాగం అనంతరం లభించిన పాయసం కౌసల్య,సుమిత్ర, కైకేయిలకు పంచగా శ్రీరాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు జన్మించారు. శ్రీరాముడు కౌసల్యాదేవికి జన్మించాడు.ఈజననం కేవలం రాజకుమారుడి పుట్టుక కాదు ధర్మాన్ని స్థాపించేందుకు అవతరించిన మహోన్నత సంఘటనగా భావిస్తారు. శ్రీరాముడు చిన్నప్పటి నుంచే ధైర్యసాహసాలు ప్రదర్శించాడు. విశ్వామిత్ర మహర్షితో కలిసి వెళ్లి తాటక వధ చేశాడు. యజ్ఞాలను భంగం చేసే రాక్షసులను సంహరించాడు.ఇది ధర్మరక్షణలో ఆయన తొలి అడుగు.సీతా స్వయంవరం శివధనస్సు విరిచిన రాముడు మిథిలా రాజు జనకుడు నిర్వహించిన స్వయంవరంలో శివధనస్సు ఎత్తి విరిచినవారే సీతాదేవిని వివాహం చేసుకోవాలని నిబంధన. అనేక రాజులు విఫలమయ్యారు. శ్రీరాముడు ధనస్సు ఎత్తి విరిచాడు. అనంతరం సీతారాముల వివాహంజరిగింది.ఈసంఘటన ధర్మబద్ధమైన దాంపత్యానికి ప్రతీకగా భావిస్తారు.వనవాసం పితృవాక్య పరిపాలనకు ఆదర్శం.దశరథుడు ఇచ్చిన వరాల కారణంగా కైకేయి అభ్యర్థన మేరకు శ్రీరాముడు 14 సంవత్సరాల వనవాసానికి వెళ్లాడు.రాజ్యం తనకు రావాల్సినప్పటికీ, తండ్రి మాట కోసం ఆయన అడవికి వెళ్లడం ధర్మానికి అతి గొప్ప సీతాదేవి,లక్ష్మణుడు ఆయనతో పాటు వెళ్లారు.

**సీతాపహరణం రామాయణంలో కీలక ఘట్టం**

లంకాధిపతి రావణుడు మాయచేసి సీతాదేవిని అపహరించాడు.దీనితో శ్రీరాముడు హనుమంతుడు, వానరసేన సహాయంతో లంకపై దండయాత్ర చేశాడు. శ్రీరాముడు రావణుడిని సంహరించి సీతాదేవిని రక్షించాడు.ఈ యుద్ధం సత్యం అసత్యం మధ్య జరిగిన మహాసంగ్రామంగా భావిస్తారు. ధర్మం ఎప్పుడూ గెలుస్తుందనే సందేశాన్ని ఇది ఇస్తుంది.రామరాజ్యం ఆదర్శ పాలన వనవాసం ముగిసిన తర్వాత అయోధ్యకు తిరిగి వచ్చి శ్రీరాముడు రాజ్యాభిషేకం పొందాడు. ఆయన పాలనలో ప్రజలు సంతోషంగా జీవించారు అన్యాయం లేదు.ధర్మం పరిరక్షించబడింది సమానత్వం నిలిచింది.అందుకే "రామరాజ్యం" అనే పదం ఆదర్శ పాలనకు చిహ్నంగా మారింది.శ్రీరామనవమి రోజున ప్రజలు ఆచరించే ఆచారాలు శ్రీరామనవమి రోజున భక్తులు ఉపవాసం ఉంటారు.దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రామాయణ పారాయణంచేస్తారు.సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు.నైవేద్యాలుగా పానకం,వడపప్పు చల్లని పానీయాలు,బెల్లం నీరుఇవి వేసవి కాలంలో శరీరానికి శాంతిని ఇస్తాయి.శ్రీరామనవమి ద్వారా ప్రజలు సంకేతం. ధర్మం పాటించాలి,సత్యం చెప్పాలి,పెద్దల మాట గౌరవించాలి కుటుంబ విలువలుకాపాడాలి,కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. శ్రీరాముడు కష్టాల్లో కూడా ధర్మాన్ని విడిచిపెట్టలేదు. నేటి కలియుగంలో మనుషుల ప్రవర్తన కుటుంబ విభేదాలు పెరుగుతున్నాయి.నాయకత్వం తగ్గుతోంది. విలువలు క్షీణిస్తున్నాయి.ఈనేపథ్యంలో శ్రీరాముడి జీవితం మార్గదర్శకం.ఆయన జీవితం ప్రజలకు సమతుల్య జీవన విధానాన్ని నేర్పుతుంది.శ్రీరాముడు ఆదర్శ పురుషుడు.శ్రీరామనవమి పండుగ కేవలం పూజలు, ఆచారాలకే పరిమితం కాదు.ఇది ధర్మానికి పునాది. జీవనానికి మార్గదర్శి. శ్రీరాముడి గుణాలను ఆచరిస్తే సమాజం శాంతి, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతుంది. ప్రతి ఇంట్లో ధర్మం నిలవాలి.ప్రతి మనసులో రాముడు నివసించాలి.



## పవర్ ప్లాంట్ ప్రభావం శ్వాసకోశ వ్యాధులతో గ్రామాలు విలవిల

జైపూర్ మార్చి 26 ప్రజా జ్యోతి : జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ తో పెగడపల్లి,గంగిపల్లి, ఎల్కంటి,గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా గత ఐదేళ్లుగా ఒక్క లీడర్ కూడా పట్టించుకోలేదని నాయకులు ముందుగానే స్పందించి ఉంటే ప్రజలకు ఈ పరిస్థితి వచ్చేది కాదని నిట్టూరి జనార్ధన్ విమర్శించారు.లీడర్ల స్వభావం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు.పవర్ ప్లాంట్ ను ప్రశ్నిస్తే నా పనులు జరగవు అని ముందుగానే గమనించి లీడర్లు గ్రామాలను నాశనం చేశారని అన్నారు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల వెలువడుతున్న కాలుష్యం పరిసర గ్రామాల ప్రజల జీవనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ నాయకుడు నిట్టూరి జనార్ధన్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్లాంట్ నుంచి విడుదలవుతున్న బూడిద,దుమ్ము రసాయన కణాలు గాలిలో కలిసి ప్రజలు పీల్చుకోవడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని చెప్పారు.దగ్గు ఆస్తమా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కళ్ల మండుట చర్మ వ్యాధులు వంటి సమస్యలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. కొంతమంది ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా పవర్ ప్లాంట్ నుంచి వచ్చే బూడిద (ఫ్లై యాష్) పొలాలపై పడడం వల్ల వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని పంట దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.తాగునీటి వనరులు కూడా కాలుష్యానికి గురవడంతో గ్రామస్తులు శుద్ధమైన నీరు దొరకక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రతిరోజూ ఇళ్లపై వీధులపై దుమ్ము పొరలా పేరుకుపోవడం వల్ల ప్రజలు ఇంటి బయటకు రావడానికే భయపడే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు. డీఈవో యాదయ్య

అలరించిన అక్కపెల్లిగూడ పాఠశాల వార్షికోత్సవం

జన్నారం,మార్చ్26(ప్రజాజ్యోతి) : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మంచి ఉత్తీర్ణత ను సాధిస్తుందని అందుకు నిదర్శనమే ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాల్లో అక్కపెల్లి గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 22 మంది మంది ఎంపికైన విద్యార్థులే నిదర్శనమని జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య అన్నారు.బుధవారం సాయంత్రం మండలంలోని అక్కపెల్లి గూడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్క పెల్లి కూడా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని, ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాల్లో 22 మంది విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులను ప్రశంసించారు. గురుకులంలో సీట్లు సాధించిన 22 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు.అనంతరం ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ మాట్లాడుతూ తరగతి గదుల్లో ఏకాగ్రత పెంచుకుని, పరీక్షల్లో రాణించాలని, ప్రతి విద్యార్థి ఒక శక్తిగా మారి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్ది సమాజానికి విలువలు పెంచే విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పాఠశాల ముందుందని, ప్రభుత్వ బడులను బ్రతికించాలని విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ ప్రజలను కోరారు.వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఇంత గొప్పగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## గురుకులానికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు .

జన్నారం,మార్చి 26(ప్రజాజ్యోతి) : జన్నారం మండలం ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఎస్. సందీప్, డి. అవంతిక, జె. తన్మాయిశ్రీ, పి. హర్షిణి, జె. అరుష్, ఎన్. అహల్య, డి. శ్రీజన్ కుమార్, బి. కీర్తన లు గురుకులం ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారని ఎమ్ పి యు పి ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎంబడి సత్తన్న తెలిపారు. గురుకులం ప్రవేశ పరీక్షలో ఎనిమిది విద్యార్థులు ప్రతిభ కనబరిచి సీట్లు సాధించడం గొప్ప విషయమని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశంసించారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే దిశగా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

**మంచిర్యాల, 26 మార్చి (ప్రజా జ్యోతి):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్న నేపథ్యంలో ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష నిర్వహించి, రాబోయే ఆర్థిక సంవత్సరానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ఎస్ఆర్పి-3 గని అధికారులకు శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. గురువారం ఉదయం గనిని సందర్శించిన ఆయన, త్రీ సీమ్‌లోని ఎస్ఆర్పి-3 ప్యానెల్ పని ప్రదేశాల్లో ఉత్పత్తి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం ప్రొడక్షన్ జరుగుతున్న ప్రాంతాల్లో వర్కింగ్ కండీషన్స్‌ను తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తిని కొనసాగించాలని సూచించారు. మరో ఐదు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. నూతన పని ప్రదేశాల అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయో, అవసరమైన అనుమతుల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. అనుమతుల విషయంలో ఎలాంటి జాప్యం, ఆటంకాలు లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే, అభివృద్ధి చేయాల్సిన కొత్త పని ప్రదేశాలు, అవసరమైన అనుమతులు, అనుసరించాల్సిన



వ్యూహాలపై కూడా అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ముందుగా గని మేనేజర్ కార్యాలయంలో గ్రూప్ ఏజెంట్, గని మేనేజర్, సర్వేయర్లతో కలిసి ప్రస్తుతం కొనసాగుతున్న వర్కింగ్ ప్లేస్‌ల చార్ట్స్‌ను పరిశీలించారు. ఈ ఏడాది సాధించిన ఉత్పత్తి, ఓఎంఎస్ వివరాలను సమీక్షించి, రాబోయే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పనిముట్లు, మెటీరియల్స్‌ను ముందుగానే సమీకరించుకుని మెరుగైన ఓఎంఎస్‌తో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ జి. రవికుమార్, గని మేనేజర్ సిహెచ్. వెంకట్ రావు, సర్వేయర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గూడెంలో అభివృద్ధి బాట

- రూ. 18 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం
- తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి

**దండేపల్లి,మార్చి26(ప్రజాజ్యోతి)** :లక్ష్మీకాంతపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదివాసీ గూడెం బిక్కన్ గూడలో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. గ్రామంలో రూ. 18 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి గురువారం కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మారుమూల గూడాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చాలా ఏళ్లుగా సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్న బిక్కన్ గూడ వాసుల సమస్య ఈ రోడ్డు నిర్మాణంతో తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతపూర్ సర్పంచ్ మహేష్, ఉప సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, కాకో బాయి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కుడ్మేత సోము, పుట్టపాక శ్రీనివాస్, కాశెట్టి శంకరయ్య, కొత్తపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంపై



గూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జంకపూర్ కోదండ రామాలయంలో ఘన తలబ్రాలు -పసుపుకుంకుమ కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జంకపూర్ కోదండ రామాలయంలో పచ్చని పందిరి మరియు తలబ్రాలు పసుపుకుంకుమ కలిపే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు అనేక మహిళలు భక్తిశ్రద్ధతో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలను కలిపి తలబ్రాలను సమర్పించగా, భక్తి భావన ఆలయంలో ప్రబలంగా ప్రసరించింది. కార్యక్రమం విజయవంతంగా ముగియడంపై నిర్వాహకులను స్థానికులు ప్రశంసించారు.



# అప్రెంటీసులకు కఠిన శ్రమ పనులు ఇవ్వరాదు-సింగరేణి మార్గదర్శకాలు

**మంచిర్యాల, 23,మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్ అప్రెంటీసుల నియామకానికి సంబంధించి కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. మానవ వనరుల అభివృద్ధి విభాగం నుండి సి.ఆర్.పీ/హెచ్.ఆర్.డి/వి/2026/4779 నంబర్‌తో విడుదలైన ఉత్తర్వులను అన్ని ఏరియా జనరల్ మేనేజర్లకు పంపించింది. నేషనల్ అప్రెంటీస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్.ఏ.టి.ఎస్) కు చెందిన ట్రైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ అసిస్టెంట్ అప్రెంటీస్షిప్ అడ్వైజర్ నుంచి వచ్చిన సమాచారంలో, కొన్ని సింగరేణి యూనిట్లలో గ్రాడ్యుయేట్ అప్రెంటీసులు, ట్రైనీలను మాన్యువల్ (శారీరక శ్రమ) పనుల్లో వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొంతమంది ట్రైనీలు కఠిన ప్రవర్తనను ఎదుర్కొంటూ, సరైన శిక్షణ వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో అప్రెంటీసెస్ చట్టం మరియు సంబంధిత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంస్థ స్పష్టం చేసింది. అప్రెంటీసులను కేవలం శిక్షణ, నైపుణ్య అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని రొటీన్ లేదా కఠిన శ్రమ పనులకు వినియోగించరాదని ఆదేశించింది. మైన్స్, ఇతర విభాగాల అధిపతులకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, గ్రాడ్యుయేట్, డిప్లొమా, ఐటీఐ అప్రెంటీసులకు శారీరక శ్రమ పనులు అప్పగించకూడదని పేర్కొంది. వారి కోర్సు, సంబంధిత రంగానికి అనుగుణంగా టెక్నికల్ శిక్షణలో మాత్రమే నియమించాలని ఆదేశించింది. అన్ని అప్రెంటీసులకు సురక్షితమైన, సహాయకరమైన, నేర్చుకునే వాతావరణం కల్పించాలని, అలాగే వారు ఎల్లప్పుడూ సీనియర్ సిబ్బంది పర్యవేక్షణలోనే పనిచేయాలని సంస్థ వివరించింది . ఈ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఏరియా జనరల్ మేనేజర్లను కోరింది.

# భీమారం పోలీస్ స్టేషన్ సందర్శించిన మంచిర్యాల డీసీపీ

**మంచిర్యాల, 26,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల డీసీపీ భాస్కర్ జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్‌లతో కలిసి భీమారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న కేసుల వివరాలు, గ్రామాల సమాచారం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న డీసీపీ, పోలీస్ స్టేషన్ రికార్డులను కూడా పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీసిన ఆయన, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్ఐ రాజేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

## మందమర్రిలో భక్తులకు హనుమాన్ జెండాల పంపిణీ.

**మందమర్రి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** శ్రీరామనవమి సందర్భంగా మందమర్రిలోని రాజయోగి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు 265 హనుమాన్ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యజమానులు మెరుగు రాజు, నర్మద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తులకు సేవలు అందించడం కొనసాగిస్తున్నామని, ప్రజల ఆదరణకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర పండుగల సందర్భాల్లో కూడా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.



# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 26 మార్చి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్-1 రాజీవ్ నగర్‌లో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఇతర అధికారులతో కలిసి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి రోజువారీగా చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను సమయానికి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా పర్యవేక్షించాలని, నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగు కాలువల సమస్యలు, పట్టణ ఆరోగ్య ఉపకేంద్రంలో ఉన్న లోపాలు, అలాగే ఇండ్లపై నుంచి వెళ్లే విద్యుత్ తీగల కారణంగా నిర్మాణాలకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వన్యజీవుల దాహం తీర్చేందుకు నీటి నిల్వలు



**జైపూర్, మార్చి 26: ప్రజా జ్యోతి :** తీవ్ర వేసవి అడవుల్లో తిరిగే వన్యజీవులకు తాగునీటి కొరత తలెత్తకుండా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) చర్యలు చేపట్టారు. మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదికుంట అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు. జైపూర్ మండలంలోని ముదికుంట అటవీ ప్రాంతంలోని ఒక కాలువలో సహజంగా వస్తున్న నీటి ఊటను ప్లాంటేషన్ వాచర్ శంకర్ గుర్తించాడు. ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేయడంతో ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ స్పందించి చర్యలు ప్రారంభించారు. గురువారం కార్మికుల సహాయంతో కాలువలోని మట్టి పూడిక తొలగించి చిన్న అడ్డంకి ఏర్పాటు చేశారు. దీంతో నీరు వృథాగా పోకుండా అక్కడే నిల్వ ఉండి వన్యజీవులకు తాగడానికి సౌకర్యంగా మారింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎండకాలంలో నీటి లేమితో వన్యజీవులు ఇబ్బందులు పడుతుంటాయని, వాటి కోసం ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు అడవుల్లో జీవ సంరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీలో కానరాని ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చి 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం వాంకిడి మండలం కోమటి గూడ గ్రామ పంచాయతీలో కనిపించని వైన్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని యాది మరిచిన పాలకవర్గం ఎవరి వ్యక్తిగత పనుల్లో నిమగ్నం అవ్వడంతో కానురాని 99 రోజా ప్రజాపాలన కార్యక్రమం అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు గ్రామ అభివృద్ధి కి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిన ప్రభుత్వ పథకాలను పంచాయతీలో అమలు పరచకపోవడం గ్రామ అభివృద్ధి ఎలా సాధ్యమని గ్రామపంచాయతీ మేధావి వర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన స్థానికులు

## బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**మంచిర్యాల, 26, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని బాయ్స్ హై స్కూల్‌లో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు మంచిర్యాల మండలానికి చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) కోసం శిక్షణ కార్యక్రమంనునిర్వహించారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ రఫత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ గడియారం శ్రీహరి బిఎల్ఓలకు మార్గదర్శకత్వం వహించారు. రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సిర్ ) సర్వేను ఎలా సమర్థవంతంగా నిర్వహించా లన్న అంశంపై ఆయన సవివరంగా వివరణ ఇచ్చారు. సర్వే నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధానాలు, బాధ్యతలు వంటి అంశాలను క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహసీల్దార్ వరలక్ష్మి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ సంజీవ్ కుమార్, బిఎల్ఓ సూపర్వైజర్లు, మండలంలోని బిఎల్ఓలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## నర్సరీలో మొక్కల పెంపకంపై సర్పంచ్, ఉపసర్పంచ్ పరిశీలన

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన 99-రోజుల ప్రజాపాలన కార్యక్రమం కింద ఈదులవాడ గ్రామపంచాయతీ నర్సరీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ మరియు ఉపసర్పంచ్ సాగర్ నర్సరీని తనిఖీ చేశారు. సందర్శన సమయంలో నర్సరీలో పెరుగుతున్న మొక్కలు, వాటి ఆరోగ్యం, నిర్వహణ స్థితిని పరిశీలించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి జహూర్ మరియు పాలకవర్గ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు, మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ బడి.. ప్రతిభకు అద్దం!

**-తాళ్లపేట పాఠశాల నుంచి -ఏడుగురికి గురుకుల సీట్లు**

**-విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు**

**దండేపల్లి,మార్చి26(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తాళ్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. మొదటి విడత ఫలితాల్లోనే ఏకంగా ఏడుగురు విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు బాణావత్ ప్రభాకర్ గారు హర్షం వ్యక్తం చేశారు.

**విజేతలు వీరే:**

గురుకులాల్లో ప్రవేశం పొందిన వారిలో నెన్నెల వేదాశ్రి, బత్తిని అంజలి, కనాక శివాని, చిక్రం రవలిక, కోట రాజ్ కుమార్, బోయిని నాగచైతన్య, మరియు దుర్గం రోహన్ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిరంతర కృషి, బోధనతో పాటు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రామరాజు, పోలంపల్లి శ్రీనివాస్, మీనాక్షి తదితరులు పాల్గొని విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

**జన్నారం,మార్చి26(ప్రజాజ్యోతి) :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని జన్నారం అగ్నిమాపక అధికారి దేవానంది శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజున ఆయన మండల కేంద్రంలోని రామకృష్ణ హాస్పిటల్ నందు సిబ్బంది కి అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆస్పత్రిలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయని కావున అవి జరగకుండా ముందు జాగ్రత్త వహించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రామకృష్ణ, ఫార్మాసిస్ట్ సందీప్,సిబ్బంది రాజు,ప్రసాద్,రజిత,శ్రీ వాణి,అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విజయానికి కీలకం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గొల్లగూడ (కే) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. మొత్తం 11 మంది పరీక్షకు హాజరైనవారిలో 8 మంది ఉత్తీర్ణత సాధించడం ప్రత్యేక గుర్తింపు పొందింది. గ్రామీణ ప్రాంతంలో ఉండి కూడా విద్యార్థులు కష్టపడి, పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించడం స్థానికులు, ఊరాజులలో హర్షాన్ని సృష్టించింది. పాఠశాల ఉపాధ్యాయుడు కేశవ్ తగిన మార్గదర్శకత్వంతో విద్యార్థుల ప్రతిభకు మద్దతు అందించారని, ఆయన అంకితభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ విజయం గ్రామీణ విద్యా రంగంలో స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది. ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యుల మద్దతుతో, విద్యార్థులు తదుపరి పరీక్షలలో కూడా సూపర్ ఫలితాలను అందిస్తారని స్థానికులు ఆశాభావంతో ఉన్నారు.

# శిథిలావస్థలో చారిత్రక ఆలయండ పునర్నిర్మాణం ఎప్పుడో?

**మంచిర్యాల, 26, మార్చి ( ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం పరిధిలోని చిన్నముప్పారం అగ్రహారం గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థలోకి చేరింది. కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ ఆలయానికి గొప్ప చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్నప్పటికీ, సరైన పరిరక్షణ లేక క్రమంగా కూలిపోతున్న పరిస్థితి నెలకొంది. చరిత్రను పరిశీలిస్తే, కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుని చెల్లెళ్ళు పెద్ద ముపాంబిక, చిన్న ముపాంబిక పేర్లతో పెదముప్పారం, చిన్నముప్పారం గ్రామాలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. వీరు చెన్నకేశవ స్వామి భక్తురాళు ్ళగా ప్రసిద్ధి చెందారు. శ్రీ వైష్ణవ సంప్రదాయ వ్యాప్తిలో భాగంగా తమిళనాడులోని శ్రీరంగం, కాంచీపురం ప్రాంతాల నుంచి వచ్చిన ఆచార్యులు తెలంగాణలో స్థిరపడి ధర్మప్రచారం చేశారు. ఈ క్రమంలో శ్రీ వేదవ్యాస భట్టర్ గురువులు శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ ఆండాళ్ దేవి, శ్రీ కురత్తాళ్వార్ విగ్రహాలను తీసుకువచ్చి కోమటిపల్లి అగ్రహారంలో ప్రతిష్ఠించాలనుకున్నారు. అయితే చిన్నముప్పారం వద్ద విగ్రహాల బండ్లు ముందుకు కదలకపోవడంతో అక్కడే ఆలయ నిర్మాణం చేపట్టినట్లు చెబుతారు. దాదాపు 700 ఏళ్ల క్రితం నిర్మితమైన ఈ



ఆలయానికి అగ్రహారీకులు సుమారు 50 ఎకరాల భూమిని ధూపదీప నైవేద్యాల కోసం దానం చేశారు. ప్రపంచంలో చాలా అరుదుగా కనిపించే శ్రీ కురత్తాళ్వార్ విగ్రహం ఇక్కడ ఉండటం ఈ ఆలయానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. తమిళనాడులోని శ్రీరంగం, కాంచీపురం తర్వాత తెలంగాణలో ఈ విగ్రహం ఉండటం విశేషం. అయితే కాలక్రమేణా ఈ ఆలయం ఢిల్లీ సుల్తానుల దాడులకు గురైందని స్థానికులు చెబుతున్నారు. అనంతరం ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం కావడంతో ఆదాయం లేక ఆలయ పరిరక్షణ తగ్గిపోయింది. ప్రస్తుతం దేవాదాయ శాఖ నుంచి కేవలం నిత్య పూజలకు మాత్రమే స్వల్ప నిధులు అందుతున్నాయి.

# దీక్షలతో పాల్గెలో భక్తి జ్వాల!

**కెరమెరి, మార్చి 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని యువత ఆధ్యాత్మిక మార్గం వైపు ఆసక్తి చూపుతూ హనుమాన్ జయంతి పురస్కరించుకొని 21 రోజులుగా ఆంజనేయ స్వామి దీక్షలో నిమగ్నమయ్యారు. అనేక గ్రామాల చిన్న, పెద్ద తేడా లేకుండా యువత దీక్షల్లో పాల్గొంటూ భక్తి భావాన్ని ప్రదర్శిస్తున్నారు. మండలంలోని మొత్తం 200 పైగా ఆంజనేయ స్వామి దీక్షల్లో భాగమైనట్లు తెలుస్తోంది. దీక్షలో పాల్గొనేవారు ఒంటిపూట భోజనం మాత్రమే చేయడం, చల్లని నీటితో స్నానం, ప్రత్యేక మంగళారములు, మల్ల జపం, ఆంజనేయ స్వామి విగ్రహాల ముందు భజనాలు వంటి పద్ధతులను అనుసరిస్తున్నారు. గురు స్వాములు సంతోష్ గారు మరియు అఖిల్ గారు తెలిపారు, "ప్రతిరోజూ క్రమంగా పూజలు చేయడం వల్ల దేవునిపై నమ్మకం పెరుగుతుంది. దీక్షలో చేపట్టే అలవాట్లు ఆరోగ్యానికి కూడా మంచిది. దీక్షల సమయంలో ఏర్పడే



అనుభూతి కొత్త శాంతి, ఆనందాన్ని కలిగిస్తుంది." వారికి భక్తి భావం పెరిగినప్పటికి, దీక్ష ముగిసిన తరువాత కూడా ఈ పద్ధతులను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. దీక్షల ద్వారా యువత ఆధ్యాత్మిక మార్గంలో మరింత దృఢమైన విశ్వాసాన్ని సాధించగలుగుతున్నారు.

# రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**దిలాబాద్ బ్యూరో,మార్చి 26, (ప్రజా జ్యోతి):** రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలె క్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళి కలో భాగంగా గురువారం మా వల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరి శ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం పై రైతు శిక్ష ణ, ఆస్తుల పంపిణీ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, రైతు సంక్షేమమే ప్రభు త్వ ధ్యేయమని, రైతులు బా గుంటేనే రాజ్యం బాగుంటుంద న్నారు. జిల్లా వ్యాప్తంగా 21,0 00 విత్తన కిట్లను పంపిణీ చే స్తున్నామని, ఒక్కో కిట్ విలు వ సుమారు ₹500 ఉంటుంద ని తెలిపారు. రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమి తం కాకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై దృష్టి సా రించాలని సూచించారు. భూ మి లేని వారు తేనెటీగల పెం పకం వంటి కార్యక్రమాల ద్వా రా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. రసా యన ఎరువుల వాడకాన్ని త గ్గించి నానో యూరియాను వి నియోగించాలని, ఆవు పేడ, మూత్రంతో చేసే ప్రకృతి వ్యవ సాయం ద్వారా సాగు ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఎస్టీ రైతులకు ప్ర త్యేకంగా హైద రాబాద్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్‌లో 7 నుండి 10 రోజుల పాటు ఉ చిత శిక్షణ ఇప్పిస్తామని వెల్ల డించారు. రైతులు ఎవరూ ధై ర్యం కోల్పోవద్దని, ఏదైనా స మస్య ఉంటే వెంటనే హెల్ప్‌లై న్ నంబర్ 14416 కి కాల్ చే యాలని సూచించారు. పలు వురు రైతులు వినాయక్ చౌక్ లోని రైతుబజార్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరగా, కమిటి ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అంతకుముందు శా స్త్రవేత్తలు వ్యవసాయంలో ఆ ధునిక పద్ధతులు, ప్రకృతి సా గు ప్రాముఖ్యతను వివరించా రు.అనంతరం రైతులకు ఉచి తంగా కూరగాయల విత్తన, ఇ తర కిట్లను కలెక్టర్ పంపిణీ చే సి తేనెటీగల పెంపకం వివరా లను అడిగి తెలుసుకున్నారు.





# జన్నారం ను అసెంబ్లీ నియోజకవర్గం చేయాలి.

**అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్**

**జన్నారం,మార్చ్26(ప్రజాజ్యోతి):** జన్నారం మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని జన్నారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు.గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న సమయంలో టైగర్ జోన్ ఏర్పడడంతో మండల అభివృది వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.జన్నారం గతంలో లక్షెటిపేట నియోజకవర్గంలో ఉండేదని,ప్రస్తుతం ఖానాపూర్ నియోజకవర్గంలో ఉందని,నాలుగు జిల్లాలకు కేంద్రమైన జన్నారం అభివృద్ధి లో వెనుకబడి ఉంది కావున జన్నారం ను నియోజవర్గంగా చేయాలని అన్నారు. జన్నారం మండలం నియోజవర్గం గా అయ్యేంతవరకు జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామ పంచాయతీల తో పాటు లక్షెట్టిపేట నుండి జన్నారం వరకు పాదయాత్ర చేస్తామని అన్నారు.ఈ నెల 27 ఉదయం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి స్థానిక ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు యువకులు మహిళలు రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జన్నారం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించేంతవరకు కార్యాచరణ కొనసాగుతుందని అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారపు అశోక్, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి పవార్ దినేష్ నాయక్, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు బొంతల లక్ష్మణ్ ,ఉద్యమ నాయకులు కొండపల్లి మహేష్, సయ్యద్ రిజ్వాన్ పాల్గొన్నారు

# విద్యార్థులు ఈ కోర్సులను ఉపయోగించుకుని చదువులో రాణించాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ
- "ఆడ్ ఆన్ కోర్స్" ప్రారంభోత్సవ సమావేశం

**మంచిర్యాల, 26, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాలకు సంబంధించిన "ఆడ్ ఆన్ కోర్సులు" గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమ య్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా లైబ్రరీ విభాగాధిపతి ఎన్. పద్మ రాణి విద్యార్థులకు లైబ్రరీ నిర్వహణ విధానాలు, వాటి ప్రాముఖ్యత, ఉప యోగాలను వివరించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి జిక్రన్ సయ్యద్ "వెబ్ టెక్నాలజీ"పై అవగాహన కల్పించగా, గణాంక విభాగాధిపతి ఎం. ప్రణయ "ఎంఎస్ ఎక్సెల్" వినియోగంపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ కోర్సులను సద్వినియోగం చేసుకుని కొత్త విషయాలను నేర్చుకొని చదువులో రాణించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనూష కూడా ఈ కోర్సుల ఉపయోగాలను వివరించి, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 30 క్వింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలి స్తుండగా పట్టుకొని వ్యాన్ సిజ్ చేసి ఆరుగురిపై 6 ఏ కేసు నమోదు చేసిన ఎన్ఫోర్స్మెంట్ డీటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్

**మార్చ్ 26, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి: ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండల కేంద్రం నుండి మహారాష్ట్రలోని ఐ అహేరీ కు చెందిన ఎం.హెచ్ 33 టి 47 65 వాహనంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలి స్తుండగా చింతల మానేపల్లి మండల కేంద్రంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీలు శ్రీనివాస్ రాజ్ కుమార్ నాకు అందిన పక్క సమాచారం మేరకు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో 60 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్ కుమార్ పత్రిక ప్రకటనలు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 30 కింటల్లో తెలిపారు. అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా ప్రాథమిక విచారణలో మహారాష్ట్రలోని ద ఆహేరి కు చెందిన షేక్ నేహాల్ అనే వ్యక్తి తన వాహనాన్ని తెలంగాణ సరిహద్దులోని గ్రామాలకు పంపించి స్థానిక దళారుల సహాయంతో ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. ఇట్టి అక్రమ



వ్యాపారం పై నేహాల్ షేక్ తో పాటు 5గురు నిందితులపై 6ఎ కేసు నమోదు చేసి అక్రమ బియ్యం రవాణా చేస్తున్న ఎంహెచ్ 33, టి 4765 వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు. అదేవిధంగా బియ్యం అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చట్టరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్ఫోర్స్మెంట్ డీటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యులకు గౌరవ వేతనం అందించాలి, వార్డ్ మెంబర్ల వినతి పత్రం సమర్పణ



**మార్చి26,సిర్పూర్(టి)నియోజకవర్గ ప్రతినిధి:ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మం డలంలోని పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించి వారికి శిక్షణ అవగాహన కార్యక్రమంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరి శుద్యం,త్రాగునీటి సరఫరా,రోడ్లు డ్రైనేజీలు శుభ్రం చేయించడం, విద్యుత్ స్తంభాలకు బల్బులు పెట్టించడం పై వివరించి విశ్లేషించి కులుప్తముగా అవగాహన కల్పించారు. అదేవిధంగా 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలకు పాటు మండలాన్ని అభివృద్ధి చేయుటకు నిరంతరం కృషి చేసి పనులు చేయించాలని సూచించారు. వీటితోపాటు మండలంలోని నిరుపేద ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారికి అండగా ఉండి, సహాయ సహకారాలు అందించి కార్యాలయాల్లో పనులు చేయిం చాలని సూచించారు. వార్డ్ మెం బర్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు గౌరవ వేతనం ఇవ్వాలని ఎంపీడీఓ సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. వార్డు సభ్యుల ముగింపు శిక్షణ కార్యక్రమానికి డిఎల్పిఓ హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల పరి షత్ అభివృద్ధి అధికారి సత్యనా రాయణ,మండల పంచాయతీ అధికారి వినోద్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న వార్డ్ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్య క్రమంలో మండలంలోని అన్ని గ్రామల ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు, పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల పుణ్యదంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, 26,మార్చి (ప్రజా జ్యోతి):** రేపు (శుక్రవారం) జరగనున్న శ్రీ రామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల గ్రామ పరిధిలో ఉన్న శ్రీ రామాలయం, శివాలయం దేవస్థానంలో కొలువుదీరిన శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముందుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ రామనవమి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి: ఎస్సై శ్రీధర్

**రామకృష్ణాపూర్,మార్చి 26 (ప్రజా జ్యోతి):** రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని గురువారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జ్ మధు కుమార్, హెడ్ కానిస్టేబుల్ సంఘ సత్తయ్య, కానిస్టేబుల్ సతీష్, హోమ్ గార్డ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆగర్వాడ గ్రామంలో పారిశుధ్యం కార్యక్రమం

**కేరమేరి మార్చి 26: ప్రజా జ్యోతి :** ఆగర్వాడ గ్రామపంచాయితీ పరిధిలో నూతన సర్పంచ్ రోజా-సోనాజీ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్యాన్ని పెంపొందించేందుకు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ఎక్స్ రోడ్ హ్యాండ్ బోరింగ్ మరియు నింగుడా లోని (నాలి) ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమం జరిగింది. గ్రామ పెద్దలు చాహకటి రాము, భీంరావ్ తదితరులు పాల్గొని, స్థానికుల సహకారంతో పారిశుధ్యం చర్యలను సమర్థవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో సక్రమంగా పారిశుధ్యాన్ని కాపాడడం, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో దోహదపడుతుందని ఆశిస్తున్నారు

## విజ్ఞానాన్ని పెంపొందించిన విహారయాత్ర



**మంచిర్యాల, 26, మార్చి (ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు మంచిర్యాల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "విజ్ఞాన విహారయాత్ర" గురువారం విజయవంతంగా ముగిసింది. కళాశాల తెలుగు విభాగం మరియు వృక్షశాస్త్ర (బోటనీ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ యాత్రను చేపట్టారు. ఈ విహారయాత్రలో బి.జెడ్.సి మూడవ సంవత్సరం, బి.జెడ్.సి రెండవ సంవత్సరం, బి.కాం (సి.ఎ) రెండవ సంవత్సరం, బి.కాం (బి.ఎ) మొదటి సంవత్సరం విద్యార్థులు కలిపి మొత్తం 75 మంది పాల్గొన్నారు. విద్యార్థులను మందమర్రి పరిసర ప్రాంతాలలోని ప్రసిద్ధ కామక్యమ్మ ఆలయం, గాంధారి వనం ప్రాంతాలకు తీసుకెళ్లారు. కామక్యమ్మ ఆలయంలో అయ్యగారు విద్యార్థులకు హిందూ ధర్మంపై అవగాహన కల్పిస్తూ ఆసక్తికరమైన విషయాలను వివరించారు. అలాగే గాంధారి వనం సందర్శన ద్వారా ప్రకృతి వైవిధ్యం, వృక్ష సంపదపై విద్యార్థులు ప్రాథమిక జ్ఞానాన్ని పొందారు. ఈ విధమైన విహారయాత్రలు విద్యార్థులలో పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహనను పెంచుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. పాండురంగ శర్మ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనూష ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ యాత్రలో తెలుగు విభాగాధిపతి కె. సరిత, అధ్యాపకులు కె. రజిత, ఆర్. మమత, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఏ. కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.



# నేరాల నియంత్రణకు నాకా బంది



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** గత రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా వ్యాప్తం గా ఏకకాలంలో నాకాబంది ని ర్వహించారు. జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన ఐపిఎస్ ఆదేశా ల మేరకు బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్లో పరిధిలో 28 చెక్పోస్ట్ అనే ఏర్పాటు చేసి చట్ట వ్యతి రేక కార్యకలాపాలు అక్రమ ర వాణాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. నిబంధనలు అతిక్ర మించి నంబర్ ప్లేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, లైసె న్స్ లేకుండా తిరుగుతున్న వా హనదారులపై చర్యలు తీసు కోవడం జరిగిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జ రగకుండా మహారాష్ట్రతో సరి హద్దుతో ఉన్న అన్ని పోలీస్ స్టే షన్ ల పరిధిలో చెక్ పోస్ట్ లో ను ఏర్పాటు చేసి కట్టడి చేయ డం జరిగిందని తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొ ని మైనర్లు వాహనాలు నడు పుతున్న క్రమంలో పరిశీలించ డం జరిగింది, డ్రంక్ అండ్ డ్రై వ్ చేయకుండా ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులను పరి శీలించారు. సరైన పత్రాలు లే కుండా వాహనాలు నడిపే వా రిపై జరిమానాలు విధించారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ జి ల్లా వ్యాప్తంగా 41 డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నంబర్ ప్లేట్ లేని 13 ద్విచక్ర వాహనాలు, స రైన ధ్రువపత్రాలు లేని మూ డు ద్విచక్ర వాహనాలు, మూ డు ఆటోలు ఒక కారు ఒక కం టైనర్ వాహనం స్వాధీనం చే సుకున్నట్లు, అదేవిధంగా జైన థ్ పిప్పర్ వాడ చెక్పోస్ట్ వద్ద అక్రమంగా అనుమతులు లే కుండా రెండు బొలెరో వాహ నంలో తరలిస్తున్న ఆరు ఎడ్ల ను స్వాధీనం చేసుకున్నట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో జి ల్లాలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వి క్ సాయి కొట్టే ఐపీఎస్, ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మావల ఎస్ హెచ్ఓ రా హుల్ కాంత్ ఐపిఎస్, సిఐ లు, ఎస్సైలు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేష న్ల పరిధిలో పాల్గొన్నారు.

# మహిళా ఆపద్బాంధవురాలు "పోలీస్ అక్క"

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో మహిళ లు చిన్నారుల రక్షణకై ప్రారం భించబడిన పోలీసు అక్క అ నే కార్యక్రమానికి విశేష ఆదర ణ లభించడం జరుగుతుంది. గురు వారం పోలీసు ముఖ్య కార్యాలయం లో పోలీసు అ క్క సిబ్బందిచే ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ పాల్గొని సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ మొదటగా జిల్లా వ్యాప్తంగా ప్రజలచే విశేష ఆద రణ పొందుతున్న "పోలీస్ అ క్క" సిబ్బందిని ప్రత్యేకంగా అ భినందించారు. బాల్య వివా హాలు నిలిపి వేయడంలో, మ హిళలపై జరుగు నేరాలు ఆప డంలో, ఆకతాయిల వేధింపు లు నిరోధించడంలో బాలికలు ముందుంటూ పోలీసు అక్క కు ఫిర్యాదు చేయడంతో షీ టీం బృంద సభ్యుల సహాయం చెత సమస్యల పరిష్కారాల కు కృషి చేయడం జరుగుతుం ది. వేధింపులు గురైన సమ యంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ మహిళలకు అం డగా ఉంటుంది "పోలీసు అ క్క". ఈ నెల రోజుల వ్యవ ధి లో షీ టీం బృంద సభ్యులచే పోలీసు ఆక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా 45 ప్ర భుత్వ పాఠశాలలను సంద ర్శించి విద్యార్థులకు జిల్లా పో లీసు వ్యవస్థ ఎలాంటి కష్ట స మయంలోనైనా అత్యవసర సమయంలోనైనా అందుబా టులో ఉంటూ, ఆపద్బాంధ వుడిగా వ్యవహరిస్తూ సేవలం దిస్తుందని తెలిపారు. చిన్నా రులు తమ సొంత కుటుంబ సభ్యులతో ఉండే విధంగా పో లీసు అక్క సిబ్బందికి పాఠశా లల్లో కళాశాలల్లో జరిగే ప్రతి విషయాలను పంచుకోవాలని తెలిపారు. పాఠశాల లో, కళా శాలలో, రోడ్లపై, ఇతర ప్రదేశా లలో ఎలాంటి వేధింపులు జరి గినా వెంటనే డయల్ హండ్రెడ్ లేదా ఆదిలాబాద్ షీ టీం 871 2659953 నెంబర్ ద్వారా సం ప్రదించి, సహాయం పొందవ చ్చును తెలిపారు. నెల రోజు ల వ్యవధిలో పోలీస్ అక్క సి బ్బంది 60 గ్రామాలను సంద ర్శించి 131 అవగాహన కార్య క్రమాలు నిర్వహించారు ఇం దులో దాదాపు 25 ఫిర్యాదుల ను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఆకతాయి వేధిం పుల కారణంగా పదిమంది కి కౌన్సిలింగ్ ద్వారా పరిష్క రించడం జరిగిందని. అదేవి ధంగా పలువురి పై ఈ పెట్టి కే సులు ఎఫ్ఐఆర్ కేసులు న మోదు చేయడం జరిగిందని, స్వయంగా చిన్నారులు, వి ద్యార్థులు ఇచ్చిన సమాచా రంతో ఇప్పటివరకు 17 బా ల్యవివాహాలను నిలిపివేయ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల రోజుల వ్య వధిలో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన సిబ్బందికి ప్రశంస పత్రా లను అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో విమె న్ పి ఎస్ ఇన్స్పెక్టర్ బిడి ప్రే మ్ కుమార్, షీ టీం బృందం ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టే బుల్ వాణిశ్రీ, పోలీస్ అక్క సభ్యులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు

# ఆడే గజేందర్‌ను కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి




**నేరడిగొండ, మార్చి 26: (ప్రజాజ్యోతి )::** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఏనుగు లక్ష్మారెడ్డి గురువారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నేరడిగొండ మండలంలోని గజేందర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, లక్ష్మారెడ్డి ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులను, కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి లక్ష్మారెడ్డి చేసిన కృషిని గుర్తించి అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందని ఆయన తెలిపారు. ఏనుగు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి, అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని, పార్టీ గెలుపు కోసం శ్రమిస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

## సిర్పూర్(టి) నూతన ఎస్సైగా బాధ్యతలు చేపడుతున్న సాగర్ కు శాలువాతో ఘనంగా సన్మానించి హెచ్.పీ గ్యాస్ డీలర్ మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్



**మార్చ్26,సిర్పూర్(టి)నియో జకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై డి. సాగర్ పదవి బాధ్యతలు చేపడుతున్న క్రమంలో వారికి మర్యాద పూర్వ కంగా కలిసిన సిర్పూర్(టి)హెచ్. పీ.గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించి శాలువా తో ఘనంగా సన్మానించి సత్కరిం చారు. ఈ సందర్భంగా ఖుర్షీద్ హుస్సేన్ మాట్లాడుతూ.సిర్పూర్ (టి) మండలంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని కాంక్షించారు.

# పెంబి వారసంతకు 28 న వేలంపాట

**ఖానాపూర్ (పెంబి )మార్చ్ 26 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో గల వారసంతకు వేలంపాట ఈనెల 28 నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కూచంపల్లి నరేష్ చారి సర్పంచ్ మల్లెపల్లి సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు వేలంలో పాల్గొనవారు 10వెల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని వేలం పాటలో పాల్గొనే వ్యక్తులకు గ్రామపంచాయతీలో ఎలాంటి బకాయిలు ఉండరాదని అన్నారు ఎక్కువ డబ్బులు చెల్లించే వ్యక్తులకు వారసంత అప్పగించడం జరుగుతుందన్నారు వేలంలో నెగ్గిన వ్యక్తి పాడిన పాట డబ్బుల్లో 50% చెల్లించాలని మిగతా మూడు నెలలు కిస్తీలుగా చెల్లించాల్సి ఉంటుందని దీనికి నెలవారీగా చెక్కులు వేసి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు ఏదైనా తుది నిర్ణయం పెంబి గ్రామపంచాయతీ పాలకవర్గం కార్యదర్శి కే చెల్లుతుందని తెలిపారు సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి కూచంపల్లి నరేష్ చారి తెలిపారు

# జిల్లా నాయ కులను సన్మానిం చిన ఇచ్చోడ కాంగ్రెస్ నాయ కులు



**ఇచ్చోడ, మార్చి 26, (ప్రజా జ్యోతి):** ఇటీవలే జిల్లా కార్యవర్గంలో చోటు దక్కిన నాయకులను ఇచ్చోడ పార్టీ నాయకులు ఘ నంగా శాలువాలతో సత్కరిం చారు. ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్, జిల్లా అధికార ప్రతినిధి కొమరం కోటేశ్వర్ లను శాలు వాలు కప్పి సన్మానించి సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఇ చ్చోడ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డి, బోథ్ ని యోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియో జకవర్గం మైనార్టీ చైర్మన్ ము స్తఫా, మాజీ ఎంపిటీసి సభ్యు లు జహిద్, బోథ్ సీనియర్ నా యకుడు మహమ్మద్ భాయ్, రషీద్, చోలే ప్రభాకర్, మహ బూబ్, భూతిలక్ష్మణ్, శాదిక్, మేస్త్రంరెడ్డి, తదితరులు పా ల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 26, (ప్రజా జ్యోతి):** ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టాస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు పదవ తరగతి, ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9:00 నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఉంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 4 పదవతరగతి, 3 ఇంటర్మీడియట్‌కు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉండాలని, తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా పత్రాల రవాణా, భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7 గంటల నుండే ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. అదే విధంగా మార్చి 29 ఆదివారం రోజు జరగనున్న 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో సుమారు 20,000 మంది గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాలని లెర్నింగ్ సెంటర్ల నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. వారందరికీ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, బేస్‌లైన్ టెస్టులకు హాజరుకాని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్లు అశోక్, సుజాత్ ఖాన్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు శైలజా, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 30న ఖానాపూర్ మున్సిపాలిటీ వారసంత వేలంపాట

**కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన వారసంత వేలం మార్చ్ 30న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ప్రకటనలో తెలిపారు వేలంపాటకు డిపాజిట్ గా 1లక్ష రూపాయల డిడి తీసి 30 లోపు కార్యాలయంలో చెల్లించాలని అన్నారు మున్సిపాలిటీకి సంబంధించిన షరతులు వర్తిస్తాయని ముప్పయిన ఉదయం 11 గంటల నుంచి వేలంపాట నిర్వహించి వేలంలో ఎక్కువ మొత్తంలో పాడిన వ్యక్తులకు ఖానాపూర్ పట్టణంలోని మొగల్ పుర ఏరియాలో గల వారసంతాను అప్పగించడం జరుగుతుందని తెలిపారు

## సన్మానం



**బోథ్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గురువారం బీసీ టైం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రజాకా సంఘం సర్పంచులకు ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా మండలంలోని కౌట బి గ్రామ సర్పంచ్ బోథ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఒరుగంటి స్వామి ని ఘనంగా సన్మానించినట్లుగా తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సూర్యారావు జర్నలిస్టుల రఘు ఐలమ్మ మనుమరాలు రాష్ట్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించి న ఆర్ఐ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 26, (ప్రజా జ్యోతి):** తాంసీ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతూ మరణించిన మడ పాచీ సంతోష్ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం పరామర్శించారు. భీంపూర్ మండలం కరంజి (టి) గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, భీంపూర్, తాంసి తహసీల్దార్లు రమేష్, లక్ష్మీ, కలెక్టరేట్ ఏవో వర్ణ, రెవెన్యూ అధికారులు కార్తీక్, రాజేశ్వర్, కుటుంబ సభ్యులు సంగీత, చంద్ర శేఖర్, రుతిక్, తదితరులు పాల్గొన్నారు.





## ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మట్టేరి రాజశేఖర్

**ఖానాపూర్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ బార్ అసోసియేషన్ గురువారం జరిగిన ఎన్నికల్లో మట్టేరి రాజశేఖర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మొత్తం 37 ఓట్లలో రాజశేఖర్ 22 ఓట్లు సాధించి, 7 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థి అభ్యర్థి ఎం. సురేష్‌పై గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు కమోజీ వేణుగోపాల్, షబ్బీర్ పాష తెలిపారు. ఎన్నికల్లో మద్దతు చేసిన కౌన్సిలర్ రాజురా సత్యాన్ని రాజశేఖర్ బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఏజీపీ అసిఫ్ అలీ, పసుల రాజలింగం, వెంకట మహేంద్ర, ఐ వెంకటేష్, పొలంపల్లి రాజు, బాశెట్టి శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి,సురేందర్, అశోక్, నరేంద్రనాథ్, కమలాకర్ పాల్గొన్నారు.

## యువత పోరాటంతోనే ఫైర్ స్టేషన్



**బోథ్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** బోథ్ ప్రాంత యువకుల అవిశ్రాంత అలుపెరుగని ఐక్య ఉద్యమ పోరాటంతోనే ఈ ప్రాంతానికి ఫైర్ స్టేషన్ ప్రభుత్వం మంజూరు చేసినట్లుగా యువత పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం రాగానే ఎక్కడ అగ్నిప్రమాదం జరుగుతుందో అని బోథ్ ప్రాంత ప్రజలు ఆందోళన చెందేవారు అని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం అగ్ని ప్రమాదాలు బోథ్ మండల కేంద్రంతో పాటుగా చుట్టూ పక్క గ్రామాలలో చాలా జరిగినట్లుగా తెలిపారు. దీంతో వాటన్నింటినీ చూసి బోథ్ యువత ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చెయ్యాలని పలు రాస్తారోకులు ధర్నాలు ఉద్యమాలు చేశారు అని అప్పటి నాయకులు యువత ఉద్యమం చేసిన వారిపై కేసులు నమోదు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ కేసు కొరకు గత మూడు సంవత్సరాలనుండి కోర్ట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నాము అని మా భవిష్యత్తును లెక్కచేయ్యకుండా ఉద్యమాలు చేసి మన ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలనే సంకల్పంతో ఉద్యమిస్తూనే ఉన్నాము. కానీ కొందరు నాయకులు మేమే మంజూరు చేయించామని గొప్పలు చెప్పుతూ ప్రెస్ నోట్ ఇస్తున్నారు. కానీ అందరికి తెలుసు ఉద్యమం ద్వారానే మంజూరు అయ్యిందని కావునా యువత కోరుకునేది మనప్రాంత అభివృద్ధి మాత్రమే అని గొప్పలు కావు అని తెలిపారు.



## పెంబి వివో భవనం, షెడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

**ఖానాపూర్( పెంబి )మార్చ్ 26 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండల కేంద్రంలో ఐకేపీకి చెందిన వివో భవనంతో పాటు వర్క్ షాప్ షెడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు నిర్మాణాలకు 10 లక్షల చొప్పున 20 లక్షలు మంజూరయ్యాయని ఐకెపి ఏపిఎం రాజేష్ సిసి రమేష్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో పెంబి సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి ఎమ్మార్వో లక్ష్మణ్ మాజీ మార్కెట్ చైర్మన్ పుప్పాల శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి తులాల శంకర్ మమత వార్డు సభ్యులు గుగ్గిల రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు భవనంతో పాటు షెడ్డును నాణ్యతగా త్వరలో పూర్తిచేసి ఐకెపి కార్యాలయ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సర్పంచ్ స్వామి కోరారు

# అటవీశాఖ అడ్డంకులపై మరోసారి అసెంబ్లీలో గలమెత్తిన

**ఖానాపూర్ మార్చి 26 (ప్రజా జ్యోతి ) :** ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆటంకంగా అడ్డంకిగా మారడంతో పాటు గిరిజన గ్రామాల్లో రహదారులు వేయకుండా కూడా ఆక్షేపణలు నిబంధనలు విధించి అభివృద్ధిని అటవీశాఖ అడ్డుకుంటుందని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు.తన ఖానాపూర్ ఎస్టి నియోజకవర్గం 3 జిల్లాలకు సంబంధించిన మండలాలు ఉండగా తాను 4జిల్లాలకు సంబంధించిన సమస్యను అటవీశాఖ ఇబ్బందుల్ని సభకు వివరిస్తున్నట్లు గురువారం జరిగిన అసెంబ్లీలో మాట్లాడారు తన ఖానాపూర్ నియోజకవర్గం నిర్మల్,ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాకు చెందిన మరో జిల్లా ఆసిఫాబాద్ సంబంధించిన సమస్యలపై అడుగుతున్నానని అన్నారు గిరిజనులకు అడవి బిడ్డలకు అటవీశాఖ అభివృద్ధి నిరోధకులుగా మారారని ఇందిరమ్మ ఇండ్లకు కనీసం ఇసుకను కూడా రెవెన్యూ పరివాహక ప్రాంతం నుండి తీసుకురానీయకుండం వల్ల నిరుపేద ఇండ్ల నిర్మాణాలు జరగడంలేదని నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లతోపాటు మరో 500 గిరిజన ప్రత్యేకంగా కేటాయించారని ఇలా అయితే ఇల్లు ఎలా నిర్మించాలని, లబ్ధిదారులు ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ తమ దృష్టికి తెస్తున్న దీనిపై ఎలాంటి చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు రోడ్లు వేయకుండా ఇబ్బందులు చేస్తున్న విషయాన్ని గతంలో అటవీ శాఖ మంత్రికి జిల్లా ఇన్చార్జి మంత్రి కి పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించిన అధి పరిష్కార దశలోనే ఉందని గుర్తు చేశారు గిరిజన గ్రామాలైన యాపల గూడ,గుమ్ములకుంట దొంతిగూడా, దేవునిపల్లి దొంగలపల్లి మల్యాల అల్లంపల్లి లాంటి గ్రామాల్లో అటవీశాఖ హద్దుల్ని



నియమించే క్రమాన్ని తమ దృష్టికి తేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో అటవీశాఖ రెవెన్యూ శాఖ కలిపి సర్వే చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు అటవీ శాఖ అధికారులు విచక్షణ రహితంగా డ్రోన్ల ద్వారా ఆకాశమార్గంలో గిరిజన గ్రామాల గూడాలకు సర్వే చేయడం అక్కడ నివసిస్తున్న ముఖ్యంగా స్త్రీలకు ఇబ్బందికరంగా మారిందని ఆ గ్రామాల్లో గల గిరిజన మహిళలకు ప్రత్యేకంగా స్నానాల గదులు లేక ఓపెన్ గా ఉన్న క్రమంలో తాత్కాలికంగాపై కప్పు లేకుండా నిర్మించుకొని స్థానాలు ఆచరిస్తారని అన్నారు డ్రోన్ల ద్వారా సర్వే జరుపుతే ఇది ఇబ్బందికరమైన పరిస్థితి అక్కడి మహిళలకు కలుగుతుందని గమనించాలని ఆవేదన చెందారు ఈ విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించి అడవి బిడ్డల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పాటు అభివృద్ధి పరంగా గ్రామాల్లో రోడ్ల ఇతరత్రా పనులు చేసుకోవడానికి అటవీ శాఖ అడవి హద్దులు( గెట్లను) సాధించుకునే క్రమంలో రెవెన్యూ శాఖకు అటవీ శాఖ కలిసి సర్వేలు జరిపి న్యాయం చేయాలని అసెంబ్లీ సాక్షిగా వెడమ బొజ్జు పటేల్ కోరారు దీనికి మంత్రి వడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే వివరించిన పరిస్థితి వాస్తవమేనని సభలోఅన్నారు .

## మీ సేవ కేంద్రాలు ప్రజలకు అనుగుణంగా సేవలందించాలి

**తనిఖీలు చేసిన "మీసేవ "జిల్లా అధికారులు నదీమ్, ప్రవీణ్ కుమార్ లు**

**ఖానాపూర్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి ) :**మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అనుగుణంగా సేవలందిస్తూ అధిక రుసుములు వసూలు చేయరాదని నిర్మల్ జిల్లా మీసేవ అధికారులు నదీమ్ ప్రవీణ్ కుమార్ ను అన్నారు జిల్లాలో ప్రజలకు అందుతున్న మీసేవా సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఇ-జిల్లా మేనేజర్ నదీమ్, జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి కుంటాల, భైంసా, కుబీర్ మండలాల్లోని పలు మీసేవా కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. పౌరుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు తప్ప ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకూడదని స్పష్టంగా ఆదేశించారు. సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును సమయానికి పరిష్కరించాలని సూచించారు. అలాగే, ఈఎస్‌డీ కార్యాలయం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. మీసేవ కేంద్రాలలో పారదర్శకత ఉండేలా అవసరమైన పలు సూచనలు జిల్లా అధికారులు నదిమ్. ప్రవీణ్ కుమార్ లు తెలిపారు మీసేవా కేంద్రాలలో ప్రజలకు ఏవైనా ఉల్లంఘనలు కనుగొనబడిన పక్షంలో ఈఎస్‌డీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## బోథ్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, మార్చి 26 (ప్రజా జ్యోతి):** బోథ్ గురువారం జరిగినటువంటి బోథ్ బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి సంబంధించి ఎన్నికలు, ఎన్నికల ఆఫీసర్ న్యాయవాది అంగద్ కేంద్రే ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కొత్తగా ఎన్నుకోబడ్డ బార్ అసోసియేషన్ బాడీని ప్రకటించారు. అధ్యక్షుడిగా వామన్ రావు దేశ్ పాండే,ఉపాధ్యక్షుడిగా దమ్మపాల్, సెక్రటరీగా ఠాకూర్ రూపేందర్,జాయింట్ సెక్రటరీ గా గంగా సాగర, కోశాధికారి గా కుమ్మరి విజయ్, స్పోర్ట్స్ సెక్రటరీగా జమీర్ ఖాన్ ను ఎన్నుకోవడం జరిగింది. బోథ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వివేక్ సింగ్, హరీష్,మహేష్,సందేశ్,లు పాల్గొన్నారు.





## యునెస్కో ద్వారా ప్రచురిత మైన పుస్తకంలో ఆదివాసీ ఉ పాధ్యాయుడు తొడసం కైలా ష్ గురించి ప్రస్తావన

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 26, (ప్రజా జ్యోతి):** న్యూ ఢిల్లీ లో జరుగుతున్న రెండు రోజుల 10వ జాతీయ జనజాతి, లోక్ సంస్కృతి సా హిత్య ఉత్సవంలో రెండవ రో జు కార్యక్రమంలో యునెస్కో లింగ విద్యా జాతీయ కార్యని ర్వాహణ అధికారి డాక్టర్ హుమా మా మసూద్ అధ్యక్షత వ హించిన ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ గోండి భాషా రచ యిత తొడసం కైలాష్ తాను గోండి, కొలామి, తోటి తెగల లో ప్రచురింపబడిని, మౌఖిక సాహిత్యం, పౌరాణిక పాట లు, కథలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చా రు. తొడసం కైలాష్ గోండి భా ష పరిరక్షణ కొరకు చేస్తున్న కృషిని డాక్టర్ హుమా మసూ ద్ కొనియాడారు. ఈ సంద ర్భంగా మసూద్ మాట్లాడు తూ "నేను గతంలో కైలాష్ గిరిజన భాషల పరిరక్షణ కో సం తాను చేస్తున్న కృషిని వి న్నానని, ఆయనతో గతంలో ఫోన్ లో మాట్లాడానని, కానీ ఇప్పుడు ఆయనను తాను ప్రత్యక్షంగా చూశానని అన్నా రు. ఆయనతో వేదిక పంచు కోవడం నాకు చాలా సంతో షంగా ఉంది అని చెప్పారు. కైలాష్ గోండి భాష కు చేస్తున్న కృషి మెచ్చుకుంటూ తాము గతంలో ఆయన గురించి భా షా మ్యాటర్ అనే 168 పేజీల పుస్తకం లో 46 వ పేజీలో తొ డసం కైలాష్ గోండి కొలామి భాషలకు చేస్తున్న కృషిని గు రించి ప్రస్తా వించామన్నారు. భవిష్యత్తులో ఆయనతో ఒక సినిమా తీయాలని అ నుకుం టున్నాము" అని చెప్పారు. ఆ తరువాత తొడసం కైలాష్ తో డాక్టర్ హుమా మసూద్ ఫోటో దిగి యునెస్కో ప్రచురించిన 'భాషామ్యాటర్' కైలాష్ కి బ హుకరించారు.

## నేడు సిరికొండ అంగడి బజార్ కు వేలం పాట

**సిరికొండ మార్చి 26( ప్రజా జ్యోతి) :** సిరికొండ మండలం కేంద్రంలో ప్రతి శు క్రవారం నిర్వహించే వా రసంత కు నేడు వేలంపాట ని ర్వహించనున్నట్లు సర్పంచ్ బొడ్డు దత్తాత్రి తెలిపారు. ఈ వేలం పాట పాల్గొనేవారు 10 వేలు రూపాయలు డిపాజిట్ పెట్టి వేలం పాటలో పాల్గొనా లని,ఉమ్మడి మండలాలను కలిగి ఉన్నటువంటి సిరికొండ అంగడి బజార్ శుక్రవారం బా గా రద్దీగా ఉండడం, చుట్టు పక్కల గ్రామస్తులు ఇచ్చోడ, ఇంద్రవెల్లి, సిరికొండ మండల గ్రామస్తులు ఎవరన్నా వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సి శంకర్

**ఉపాధ్యక్షురాలుగా వేగలం మాధవి**

**లోకేశ్వరం మార్చి 26( ప్రజా జ్యోతి)** లబార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సి శంకర ఎన్నికైనట్లు ఉపాధ్యక్షురాలు వేగలం మాధవి తెలిపారు గురువారం రోజున భైంసాలో జరిగిన ఎన్నికల్లో సి శంకర్ అధ్యక్షులుగా 39ఓట్లు గెలిచినట్లు జనరల్ సెక్రెటరీగా అన్వార్ హుస్సేన్ 35 ఓట్లు తో గెలిచినట్లు ఆమె ప్రజా జ్యోతితో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రజల జీవనశైలిలో మార్పు తీసుకురావడానికి న్యాయస్థానంలో ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షురాలు మాధవి ట్రెజరర్ ప్రవీణ్ జాయింట్ సెక్రెటరీ వర్షా లేడీస్ రిప్రజెంటేటివ్ సవిత ఎగ్జిక్యూటివ్ నెంబర్ వన్నిలా తదితరులు ఎన్నికైనారు

